జవాబుదారీతనంతో పని చేయండి

పనితీరుపై మూణ్నెల్లకోసారి సమీక్ష - ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ రెడ్డి

రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు సమర్పించాలంటూ ఆదేశం

అద్దె భవనాల్లో ఆఫీసులను ప్రభుత్వ కార్యాలయాల్లోకి మార్చాలంటూ సూచన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని శాఖల కార్యదర్శుల పని తీరుపై ప్రతినెలా సిఎస్ సమీక్షిస్తారని తెలిపారు. ప్రతీ మూణ్నెల్లకోసారి తానే స్వయంగా రివ్యూ చేస్తానని ఆయన చెప్పారు. సెక్రటరీలు ప్రతీనెలా సిఎస్‌కు విధిగా రిపోర్టును సమర్పించాలంటూ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని శాఖల కార్యదర్శులతో సిఎం సమావేశమయ్యారు. సిఎస్ రామకృష్ణారావుతోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయిందని గుర్తు చేశారు. ఈ కాలంలో కొన్ని విజయాలు సాధించామని, మరికొన్నింటికి ప్రణాళికలు రూపొందించుకున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క రంగానికీ సరైన విధానం లేకపోయిందని చెప్పారు. అందువల్ల తమ ప్రభుత్వం వివిధ రంగాలకు కొన్ని ప్రత్యేక పాలసీలను రూపొందించిందని వివరించారు. వాటి ఆధారంగా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పుకొచ్చారు. అయితే ఎంత గొప్ప ప్రణాళిక తీసుకున్నా.. అది జయప్రదం కావాలంటే అధికారుల సహకారం తప్పనిసరని సిఎం నొక్కి చెప్పారు. శాఖలు, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఫలితాలు రావని వ్యాఖ్యానించారు. అందువల్ల ఈ సమన్వయం కోసం ఒక మెకానిజాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రతీ సెక్రటరీ తన శాఖలో ఉన్న రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన పూర్తి వివరాలను ఈనెల 26లోగా సిఎస్‌కు సమర్పించాలంటూ ఆదేశించారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ సదుపాయాలు అందుతున్నాయో లేదో చూడాలని అన్నారు. అద్దె భవనాల్లో ఉన్న గవర్నమెంట్ ఆఫీసులన్నింటినీ ఈనెల 26లోగా ప్రభుత్వ కార్యాలయాల్లోకి మార్చాలంటూ అధికారులను ఆదేశించారు.

సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్, చిత్రంలో సిఎస్

కవులు, కళాకారులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- గద్వాల, వనపర్తి జిల్లాల్లో అధికారులతో సమావేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లా కేంద్రాల్లో మంగళవారం అధికారులు, వివిధ రంగాల ప్రముఖులతో గవర్నర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలంపూర్ శ్రీజోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినవని చెప్పారు. వాటి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజ్‌భవన్ ప్రజలకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో 'లోక్ భవన్'గా పేరు మార్చినట్టు తెలిపారు. విద్య అత్యంత ముఖ్యమైందని, విద్యా రంగంలో గుణాత్మక అభివృద్ధి సాధించాలని సూచించారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమాన్నిసమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారని తెలిపారు. అంతకుముందు గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం.సంతోష్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాల భౌగోళిక వివరాలు, చరిత్ర, ప్రసిద్ధ ఆలయాలు, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, వివిధ శాఖల సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. అనంతరం గవర్నర్‌కు గద్వాల చేనేత పట్టు చీర ఫ్రేమ్‌ను జ్ఞాపికగా అందజేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జ్ఞాపికను బహూకరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు గవర్నర్‌కు వినతిపత్రాలు అందజేశారు. గద్వాల బాల భవన్ చిన్నారులు గవర్నర్‌కు స్వాగతం పలుకుతూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి, ఎస్‌పి శ్రీనివాసరావు, గవర్నర్ సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్, ఎమ్మెల్యే విజయుడు, డిసిసిబి మాజీ చైర్మెన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గవర్నర్‌కు ఎడిసి మేజర్ అమన్‌కుందూ, ఎడిసి కాంతిలాల్ పటేల్, సీఎస్ఓ ఎల్.శ్రీనివాసరావు, గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఆర్‌డిఓ అలివేలు తదితరులు పాల్గొన్నారు.వనపర్తిలో గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య స్వాగతం పలికారు. జిల్లాకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు ఏ.దినకర్ బాబు విశ్రాంత ఐఎఎస్, పద్య కవి ఆకుల శివరాజ లింగం, పద్య కవి సందాపురం బిచ్చయ్య, కూచిపూడి నృత్యకారిణి వంగిపురం నీరజాదేవి, విశ్వ మానవతా సంస్థ శ్రీనివాస అల్లూరి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పెరవల్లి గాయత్రి, శిల్పి బైరోజు చంద్రశేఖర్, సెపక్‌ట్రా అంతర్జాతీయ క్రీడాకారిని రాళ్ల నవత, బాక్సింగ్ క్రీడాకారుడు నున్సావత్ వెంకటేష్, పోచ రవీందర్ రెడ్డి, చిత్రకారుడు గడ్డం శివకుమార్, జానపద కళాకారుడు రాజారాం ప్రకాష్ తమ పరిచయాన్ని ఇచ్చారు.

పాల్వంచ సిహెచ్‌సి వైద్య బృందానికి మంత్రి దామోదర అభినందనలు

హైదరాబాద్ బ్యూరో : కొత్తగూడెం జిల్లా పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి) వైద్య బృందం పనితీరును ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోషల్ మీడియా వేదికగా ప్రశంసించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి విజయవంతంగా ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడిన తీరును ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు నేతృత్వంలోని వైద్య బృందం, అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగికి తక్షణ వైద్యం అందించి కాపాడటాన్ని అభినందించారు. మారుమూల ప్రాంతంలోని ఒక సిహెచ్‌సిలో మేజర్ సర్జరీ చేయడం ప్రభుత్వ వైద్యంలో ఒక గొప్ప మైలురాయి అని ప్రశంసించారు. ప్రభుత్వ వైద్యుల అపారమైన సామర్థ్యానికి, వారి అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. ప్రభుత్వ వైద్యులు తలుచుకుంటే ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించగలరని చెప్పడానికి ఈ ఘటన ఒక బలమైన ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు.

ఫిబ్రవరి 6నుంచి క్రెడాయ్ ప్రాపర్టీ షో

- రెరా ఆమోదిత ప్రాజెక్టుల ప్రదర్శన
- నివాస కొనుగోలుదారులకు సదవకాశం
- క్రెడాయ్ ప్రతినిధుల వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్ : ప్రముఖ ప్రయివేటు రియల్ ఎస్టేట్ డెవలపర్ల అత్యున్నత సంస్థ అయిన క్రెడాయ్ హైదరాబాద్ ఫిబ్రవరి 6 నుండి 8 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రాపర్టీ షో 2026ను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జైదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బి. జగన్నాథ్ రావు, జనరల్ సెక్రటరీ కె. క్రాంతి కిరణ్ రెడ్డి, ప్రాపర్టీ షో కన్వీనర్ సుశీల్ కుమార్ జైన్, కో-కన్వీనర్ ఎన్. వేణుగోపాల్‌లతో పాటు ఇతర ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ జైదీప్ రెడ్డి మాట్లాడుతూ.. నమ్మకమైన నివాసాల కొనుగోలుకు విశ్వసనీయ వేదికగా నిలువనుందన్నారు. ఈ ఎక్స్‌పోలో డెవలపర్లు, గృహ కొనుగోలుదారులు, విధాన రూపకర్తలు, పరిశ్రమ వాటాదారులను ఒకచోట చేర్చనున్నామన్నారు. క్రెడాయ్ సభ్య డెవలపర్ల నుండి రెరా ఆమోదించిన ప్రాజెక్టులు మాత్రమే ప్రదర్శించబడతాయన్నారు. ఈ ప్రదర్శనలో హైదరాబాద్ అంతటా అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ప్లాటెడ్ అభివృద్ధి, కార్యాలయ స్థలాలతో సహా విస్తృత శ్రేణి నివాస, వాణిజ్య ఆఫర్‌లు ఉంటాయన్నారు. "స్థిరమైన, చురుకైన ప్రభుత్వం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, స్థిరమైన రీతిలో పెట్టుబడిదారుల విశ్వాసం ద్వారా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలమైన ప్రాథమిక అంశాలను ప్రదర్శిస్తూనే ఉంది. 2025లో ఇటీవల జరిగిన జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ భూముల వేలం భారతదేశంలోని అత్యంత ప్రీమియం మరియు లిక్విడ్ భూమి మార్కెట్లలో ఒకటిగా హైదరాబాద్ నిలిచింది." అని జైదీప్ రెడ్డి అన్నారు. ఎలెక్ట్ ప్రెసిడెంట్ బి జగన్నాథ్ రావు మాట్లాడుతూ.. హైదరాబాద్ దీర్ఘకాలిక రియల్ ఎస్టేట్ మరింత ఆకర్షణగా ఉండనుందన్నారు. జనరల్ సెక్రటరీ కె. క్రాంతి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోలో పెద్ద స్టాళ్లు, వెల్నెస్ జోన్‌లు, సీనియర్ ఫ్రెండ్లీ స్థలాలు, క్యూరేటెడ్ ఎంగేజ్‌మెంట్ ప్రాంతాలతో మెరుగైన సందర్శకుల అనుభవాన్ని అందించనుందన్నారు.

అమెజాన్ బజార్ క్రిస్మస్ ఉత్పత్తులు

బెంగళూరు :క్రిస్మస్ పండుగ, క్రొత్త సంవత్సర వేడుకల కోసం సరసమైన ధరల్లో ఉత్పత్తులను అందిస్తున్నట్లు అమెజాన్ తెలిపింది. అమెజాన్ బజార్‌లో రూ.170కే బీచ్ థీమ్డ్ షెల్ ల్యాంప్, రూ.188కే క్రిస్మస్ కాఫీ మగ్, రూ.199కే క్యాండిల్ హోల్డర్ తదితర ఉత్పత్తులు, గృహాలంకరణ సామాగ్రులు, అనేక రకాల యాక్సెసరీల వరకు 2 కోట్లకు పైగా ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.

ఎఐప్లస్ నుంచి నోవాపాడ్స్

హైదరాబాద్ : ఎఐప్లస్ సంస్థ ఆడియో రంగంలోకి అడుగుపెడుతూ తొలిసారి 'నోవాపాడ్స్'ను ఆవిష్కరించినట్లు తెలిపింది. వీటి ప్రారంభ ధర రూ.1,000 లోపే ఉంటుందని పేర్కొంది. 2026 తొలి త్రైమాసికంలో వీటిని మార్కెట్లోకి అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించింది. సౌకర్యవంతమైన డిజైన్, ఆరోగ్యంపై దృష్టి సారించే రీతిలో వీటిలో ఫీచర్లున్నాయని ఆ సంస్థ సిఇఒ మాధవ్ సేత్ పేర్కొన్నారు.

యమహా మోటార్ కొత్త ఛైర్మన్‌గా హజిమో

చెన్నయ్ : ఇండియా యమహా మోటార్ (ఐవైఎం) గ్రూప్ కొత్త ఛైర్మన్‌గా హజిమే అయోటా నియమితులయ్యారని ఆ సంస్థ తెలిపింది. ఆయన 2026 జనవరి 1 నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారని వెల్లడించింది. ఆటోమోటివ్ రంగంలో కార్పొరేట్ స్ట్రాటజీ, కార్పొరేట్ ప్లానింగ్ మరియు కొత్త వ్యాపార అభివృద్ధిలో అయోటాకు అపారమైన అనుభవం ఉంది.

పవర్‌అప్ మనీకి రూ.100 కోట్ల నిధులు

బెంగళూరు : వెల్త్‌టెక్ స్టార్టప్ పవర్ అప్ మనీ తన సిరీస్ ఎ ఫండింగ్ రౌండ్‌లో భారీగా నిధులు పొందినట్లు తెలిపింది. ఈ రౌండ్‌లో 12 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.100 కోట్లు) నిధులు సేకరించినట్లు పేర్కొంది. పీక్ ఎక్స్‌వి భాగస్వామ్యంతో యాక్సెల్, బ్లూమ్ వెంచర్స్, కాయె క్యాపిటల్‌ల నుంచి ఫండింగ్‌ను పొందినట్లు వెల్లడించింది.

గృహ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించిన ఎల్ఐసిహెచ్ఎఫ్ఎల్

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గృహ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించినట్లు ప్రకటించింది. కనీస వడ్డీ రేటును గతంలో కంటే తగ్గించి 7.15 శాతానికి పరిమితం చేసినట్లు ఆ సంస్థ పేర్కొంది. రుణగ్రహీతలు 825 పైగా సిబిల్ స్కోర్ కలిగిన వారికి అత్యల్ప వడ్డీ రేటును అమలు చేస్తోన్నట్లు తెలిపింది. రూ.5 కోట్ల వరకు తీసుకునే గృహ రుణాలపై ఈ రేట్లు వర్తిస్తాయని తెలిపింది. సిబిల్ స్కోరు, లోన్ మొత్తాన్ని బట్టి వడ్డీ రేట్లు వేర్వేరు శ్రేణుల్లో ఉంటాయని వెల్లడించింది.

ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No.357/2025 in O.S.No.18/2025

Between:
పిటీషనరు/వాది : బొమ్మరిల్లు కనస్ట్రక్షన్స్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్ శొంటి సురేష్ కుమార్
And
రెస్పాండెంటు/ప్రతివాది: ఉప్పల అఖిలేష్ శివసాయి గౌడ్
To.
రెస్పాండెంటు/ప్రతివాది:
ఉప్పల అఖిలేష్ శివసాయి గౌడ్, తండ్రి శరత్ బాబు, రోడ్ నం.4, అక్షయ నగర్ కాలనీ, బోడుప్పల్, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రము-500039.

పై నెంబరు పిటిషను మరియు దావాలో రెస్పాండెంటు/ప్రతివాది హాజరు నిమిత్తం ది.05-01-2026 సం. తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా రోజున పైకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు దావా ముందు గ్రంధము జరుపబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ మేడపాటి వెంకట రామారెడ్డి
నర్సాపురం న్యాయవాది
23.12.2025 పాలకొల్లు-ప.గో.జిల్లా.

THE HONOURABLE COURT OF THE MACT CUM VTH ADDITIONAL DISTRICT JUDGE, VIZIANAGARAM
M.V.O.P. 419/2025

Between:
Mukku Santhosh ....Petitioner
And
Merugumala Nancharaiah and others ....Respondents

R-2. Alivelu Manga Tayaru Hanumara, W/o/D/o Venkata Ratnam Kosaraju, age unknown, Owner of the Bus bearing No AR 02 4091, R/o Inner Ring Road, Sy.No 487/2, Bachupally village, Quthbullapur, Ranga Reddy district, Telangana - 500072.

NOTICE

Please take notice that the above MVOP was filed by the Petitioner for grant of Compensation against the respondents which stands posted to 09.01.2026 for your appearance, before the above Honourable Court either personally or through an Advocate duly authorized by you (i.e., R-2 Alivelu Manga Tayaru Hanumara), if you fails appeared before the above Court on **09.01.2026 at 10.30 A.M,** the above matter will be decided ex-parte as per the material available on record.

Hence this notice.

SRI P.JANARDHANA RAO
Advocate for the Petitioner.
Vizianagaram

ముఖ గుర్తింపుతో పెరిగిన హాజరు శాతం

- ప్రతి రోజు పిల్లల సమాచారం తల్లిదండ్రులకు చేరవేత
- హెచ్ఎంఆర్ఎస్‌తో బోధన, బోధనేతర సిబ్బందికి అన్ని సేవలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మీ పిల్లలు చాలా రోజుల నుంచి కాలేజీకి రెగ్యులర్‌గా రావడం లేదని లెక్చరర్లు చెబితే తల్లిదండ్రులు ఆశ్చర్యపోయే పరిస్థితి ప్రస్తుతం లేదు. ప్రతి రోజు ఇంటి నుంచి కాలేజీకంటూ వెళ్లి బయట తిరుగుతున్నారా? లేదా కాలేజీకి క్రమం తప్పకుండా వెళుతున్నారా? అనే విషయాన్ని తల్లిదండ్రులు ఇంటి నుంచేతెలుసుకుంటున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముఖ గుర్తింపు (ఫేసియల్ రెకగ్నైజేషన్ సిస్టమ్) హాజరు తీసుకురావడంతో ఈ ఏడాది కాలేజీలకు రెగ్యులర్‌గా వస్తున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. డైరెక్టరేట్ ఆఫ్ ఇంటర్మీడియట్ తెచ్చిన సంస్కరణలు సత్ఫలితాల నిస్తున్నాయి. పకడ్బందీగా ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణ, బోధన, బోధనేతర సిబ్బందికి అవసరమైన పాలనాపరమైన సేవలను సాంకేతికసమాచార పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని సులభంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఇతర శాఖలు సైతం ఇలాంటి మార్పుల దిశగా ముందుకెళ్లేందుకు యోచిస్తున్నాయి.

రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ముఖ గుర్తింపును (ఫేషియల్ రిక్నగ్రైజేషన్) అమలు చేస్తున్నారు. దీంతో ఇంటి దగ్గర నుంచి కళాశాలకు బయలుదేరిన విద్యార్థులు నేరుగా కళాశాలలకే వస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ముఖ గుర్తింపు దాని ఆధారంగా కళాశాల నుంచి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు వెళుతున్న సందేశం.. ఒక వేళ విద్యార్థి కళాశాలకు రాకపోతే ఆ సమాచారం తెలుగు/ఇంగ్లీషు భాషల్లో తల్లిదండ్రులకు వెళుతోంది. దాంతో తల్లిదండ్రులకు తమ పిల్లలు కళాశాలకు వెళ్లింది? లేనిది? వెంటనే తెలుసుకోగలు గుతున్నారు. తాము కళాశాలకు వెళ్లేది, లేనిది తల్లిదండ్రులకు తెలుస్తుండటంతో కాలేజీ నుంచి బయటికి వెళ్లే విద్యార్థుల సంఖ్యకూడా గణనీయంగా తగ్గిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో 1,47,465 మంది విద్యార్థులున్నారు. వీరిలో ప్రతి రోజు 90 శాతానికి మంది కళాశాలలకు హాజరవుతున్నారు. విద్యార్థులమాదిరే అన్ని కళాశాలలు, కార్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది హాజరును ముఖ గుర్తింపు తీసుకుంటున్నారు. దీంతో ఉద్యోగుల హాజరుశాతం మెరుగుపడడంతోపాటు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నట్టు అధికారులు గుర్తించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్, సహకార, కెజిబివి, సంక్షేమ గురుకులాల పరిధిలోని కళాశాలల్లో గతంలో ప్రాక్టికల్స్ నిర్వహణ నామమాత్రంగా సాగేది. కానీ ప్రాక్టికల్స్ కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రాక్టికల్స్‌లో పాల్గొనకపోతే విద్యార్థులకు ఆయా అంశాల్లో జ్ఞానం కొరవడి అది ఉన్నత విద్య సమయంలో ఇబ్బందికరం గా తయారవుతున్న విషయం సిఎం దృష్టికి వచ్చింది. సిఎం ఆదేశాల మేరకు అన్ని కళాశాలల్లో ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఫైనల్ ఎగ్జామినేషన్ సమయంలోనూ ప్రాక్టికల్స్ విషయంలో ఏమాత్రం అలసత్వం చేయకూడదని సిఎం స్పష్టం చేశారు. ప్రాక్టికల్స్ నిర్వహణలో తీసుకువచ్చిన ఈ మార్పులతో రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని 10 లక్షలకుపైగా ఇంటర్ విద్యార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతోంది.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ గతంలో ఓ ప్రహసనంగా ఉండేది. పరీక్ష పేపర్ల తయారీ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూంకు, అక్కడి నుంచి జిల్లా కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్లకు అక్కడి నుంచి కళాశాలలకు తరలించేంది. ఈ క్రమంలో సరైన ఏర్పాట్లు లేకపోవడంతో పలుమార్లు లీకేజీల సమస్య ఉండేది. విద్యార్థులు తీవ్రంగా నష్టపోయేవారు. ఇప్పుడు తయారీ కేంద్రం నుంచి పరీక్ష నిర్వహణ కేంద్రం వరకు ప్రతి దశలో తరలింపునకు సంబంధించి వాహనానికి జిపిఆర్ఎస్ ఏర్పాటు చేసి దానిని మానిటరింగ్ చేస్తారు. అలాగే విద్యార్థులకు ఇచ్చే పరీక్ష పేపర్, బుక్‌లెట్‌పై కోడ్ ఏర్పాటు చేస్తారు. దీంతో ఏ దశలో ఎక్కడ అది తొలుత స్కాన్ అయింది వెంటనే తెలిసిపోతుంది. నీళ్లలో పడినా తడిచిపోని బుక్‌లెట్‌ను విద్యార్థులు ఈ దఫా ఇవ్వనున్నారు. విద్యార్థులు చెల్లించిన పరీక్షా ఫీజులు ఎప్పటికప్పుడు బోర్డుకు చేరేలా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాడ్యూల్‌లో అప్‌డేట్ చేస్తున్నారు. ఎవరైనా విద్యార్థులు చెల్లించకపోతే సంబంధిత ప్రిన్సిపాల్ నుంచి ఆ విద్యార్థి తల్లిదండ్రులకు వెంటనే సమాచారం ఇచ్చే ఏర్పాటు చేశారు. దీంతో పాటు ద్వితీయ సంవత్సరం హాల్ టికెట్‌పై ఆ విద్యార్థి మొదటి సంవత్సరంలో ఉత్తీర్ణులయ్యారా? లేదా? అనే అంశాన్ని పొందుపరుచనున్నారు. నామినల్ రోల్స్‌ను ముందుగానే ప్రిన్సిపాల్స్ వద్దే కరెక్షన్స్ చేయించనున్నారు.

సిబ్బంది సేవలకు హెచ్ఆర్ఎంఎస్

బోధన, బోధనేతర సిబ్బందికి హెచ్ఎంఆర్ఎస్ ద్వారా మెరుగైన సేవలు అందుతున్నాయి. సిబ్బందికి ఉండే 14 రకాల సెలవులు, వాటి వినియోగంపైనా పూర్తి అవగాహన సిబ్బందికి కల్పించారు. దీంతో సెలవు మంజూరు, రద్దు కూడా ఉన్నతాధికారులకు సులభంగా మారింది. సిబ్బందికి జారీ చేసే వివిధ రకాల నిరభ్యంతరాల పత్రాల జారీ, ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, రీయింబర్స్‌మెంట్ల, పింఛను చెల్లింపులకు సంబంధించి కళాశాలల సిబ్బంది, ప్రిన్సిపాల్, డిఐఇఒ, ఆర్‌జెడి నుంచి కమిషనర్ వరకు అంతా హెచ్ఆర్ఎంఎ సిబ్బందికి కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. ఫైల్ ఏ దశలో ఎవరి దగ్గర ఆగిపోయిందో ఉన్నతాధికారులకు వెంటనే తెలుస్తున్నది. తదుపరి ఏం చేయాలనే దానిపై అటు సిబ్బందికి, ఇటు ఉన్నతాధికారులకు స్పష్టత వస్తోంది. సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను కూడా ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో పర్యవేక్షిస్తున్నారు. టీచింగ్ డైరీ ఆన్‌లైన్ చేశారు. ప్రతి రోజూ ప్రిన్సిపాల్స్ వాటిని పరిశీలించి అప్‌డేట్ చేస్తున్నారు. ఆ తర్వాత వాటిని రాష్ట్ర స్థాయిలోనూ పరిశీలిస్తున్నారు.

బర్త్‌రైట్ బై రెయిన్‌బోలో సంక్లిష్టమైన లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స

- డాక్టర్ మానస బద్వేలి వెల్లడి

హైదరాబాద్ : తల్లిబిడ్డల సంరక్షణలో వైద్య రంగంలో పేరొందిన సంస్థ బర్త్‌రైట్ బై రెయిన్‌బో హాస్పిటల్‌లో 26 సంవత్సరాల వయసు కలిగిన మహిళకు అరుదైన శస్త్రచికిత్సను అత్యంత ఆధునికమైన లాపరోస్కోపిక్ ద్వారా నిర్వహించినట్లు ఆ హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. నానక్ రామ్ గూడలోని తమ హాస్పిటల్‌లో సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ మానస బద్వేలి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను ఎంతో నైపుణ్యంగా నిర్వహించారని పేర్కొంది. ఈ అత్యాధునిక లాపరోస్కోపిక్ చికిత్స ద్వారా ఆమె గర్భాశయంలోని సుమారు 2.7 కి.గ్రా బరువు కలిగిన 11 ఫైబ్రాయిడ్స్ ను విజయవంతంగా తొలగించారు. ఈ ఫైబ్రాయిడ్స్‌లో 3 మస్క్ మిలన్ (కర్బూజా పండు) పరిమాణంలోనూ మరియు మిగిలినవి బత్తాయి పండు (స్వీట్ లైమ్) పరిమాణం కలిగి ఉన్నాయి. ఈ ఫైబ్రాయిడ్స్ కారణంగా ఆమె 8 నెలలు గర్భం పరిమాణం కలిగి కనిపించినది. ఈ విధమైన కేసులో సంప్రదాయక ఓపెన్ సర్జరీ ఆవశ్యకత ఉన్నప్పటికీ అత్యంత నైపుణ్యతతో సాంకేతికతతో క్లిష్టతరమైన లాపరోస్కోపిక్ ప్రక్రియను ఉపయోగించి గర్భాశయ ఫైబ్రాయిడ్స్‌ను తొలగించటమే కాక ఆమె సంతానోత్పత్తికి ఎలాంటి భంగం వాటిల్లకుండా జాగ్రత్త వహించినట్లు డాక్టర్ మానస బద్వేలి తెలిపారు. దీనిని ఒక సవాలుగా తీసుకుని అత్యంత విజయవంతంగా పూర్తి చేశామన్నారు.

వచ్చే ఐదేళ్లలో ఐదు రెట్ల వృద్ధి లక్ష్యం

- రూ.9వేల కోట్ల రెవెన్యూ అంచనా
- అప్పురహిత సంస్థగా రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
- ఆ కంపెనీ సిఇఒ సునీల్ నాయర్ వెల్లడి

హైదరాబాద్ : నీటి నిర్వహణ, ఇండస్ట్రియల్ పార్కులు, అర్బన్ సొల్యూషన్స్ రంగాల్లో వ్యాపారాలను నిర్వహిస్తోన్న రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తన కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తోన్నట్లు ప్రకటించింది. ఇటీవల అప్పురహిత సంస్థగా మార్చినట్లు వెల్లడించింది. వచ్చే ఐదేళ్లలో రెవెన్యూలో ఐదేళ్ల రెట్ల వృద్ధిని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. మంగళవారం హైదరాబాద్‌లో రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) సునీల్ నాయర్, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ (సిఎఫ్ఒ) శ్రవంత్ రాయపూడితో కలిసి మీడియాతో మాట్లాడారు. 2025 ముగింపు నాటికి తమ కార్యకలాపాలను మరింత పటిష్టం చేసుకోవడానికి వీలుగా అప్పురహిత కంపెనీగా మార్చామన్నారు. గత ఐదేళ్లుగా చేపట్టిన పునర్నిర్మాణ ప్రక్రియ ముగిసిందని.. ప్రస్తుతం స్టాండ్‌లోన్ స్థాయిలో ఎటువంటి టర్మ్ అప్పులు లేవన్నారు. కేవలం పూర్తి చేసిన ఒక ప్రాజెక్టుకు సంబంధించి రూ.160 కోట్ల రుణం మాత్రమే ఉందన్నారు. ప్రస్తుతం కంపెనీ రెవెన్యూ రూ.2వేల కోట్లు పైగా ఉందన్నారు. ప్రతీ ఏడాది సగటున 25-30 శాతం వృద్ధితో వచ్చే ఐదేళ్లలో ఐదు రెట్ల వృద్ధితో 1 బిలియన్ డాలర్ల (దాదాపు రూ9వేల కోట్లు) రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అంతర్జాతీయంగా ముఖ్యంగా ఒమన్, సౌదీ ఇతర మిడిల్ ఈస్ట్ దేశాల్లోని ఇండస్ట్రియల్ పార్కులు, నీటి ప్రాజెక్టులపై దృష్టి కేంద్రీకరించామన్నారు. మహారాష్ట్రలో లైఫ్ సైన్సెస్ సహా మరో పెద్ద ఇండస్ట్రియల్ పార్కులను నిర్మించడానికి ప్రాథమిక ఒప్పందాలను కుదుర్చుకుందన్నారు. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా, వాటర్, అర్బన్ సొల్యూషన్స్ రంగాల్లో వస్తున్న అవకాశాలను అందుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని సునీల్ నాయర్ పేర్కొన్నారు. తాము రూ.2,085 కోట్ల కొత్త ఆర్డర్లను సాధించడం ద్వారా ఆర్డర్ బుక్ రూ.9,000 కోట్లకు పైగా పెరిగిందని శ్రవంత్ రాయపుడి తెలిపారు. అదనంగా సుమారు రూ.3,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల కోసం కంపెనీ అత్యల్ప ధరను కోట్ చేసిన బిడ్డర్‌గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

యస్‌యమ్ఇ బ్రాంచి బిసెంట్ రోడ్ బ్రాంచి (బ్రాంచ్ కోడ్ : 63640), డోరు నెం.27-129-42 & 27-06-106, గ్రావిటీ టవర్స్, 2వ అంతస్థు, ప్రకాశం రోడ్, విజయవాడ-520002. ఫోన్: 0866-2572192, 2571893, Email: sbi.63640@sbi.co.in

ఋణగ్రహీత, హామీదారుకు సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2)కు లోబడి జారీచేయబడిన నోటీసు)

ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు, చిరునామా		ఋణము, ఖాతా నెం. & చెల్లించవలసిన మొత్తము	
ఋణగ్రహీత : మెస్సర్స్ ఆర్య ఎంటర్ ప్రైజెస్, చిరునామా : సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి : సజ్జా సురేష్, నివాసము : తండ్రి : సురేష్, ఫ్లాట్ నెం.4, షారోన్ అపార్ట్‌మెంట్స్, మెథోడిస్ట్ కాలనీ, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016, **హామీదారులు :** సజ్జా నితిన్ చక్రవర్తి, చిరునామా : ఆర్య ఎంటర్ ప్రైజెస్, ఫ్లాట్ నెం.60, వార్డు నెం.8, కెపి నగర్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ, కృష్ణా జిల్లా,		టర్మ్ లోన్ అకౌంట్ నెం. 43404271576	
డిమాండ్ నోటీసు తేది	04-12-2025	యన్‌పిఎ తేది	30-11-2025
బకాయి మొత్తం: ది.04-12-2025 నాటికి రూ.4,94,76,334/- (అక్షరాల నాలుగు కోట్ల తొంభైనాలుగు లక్షల డెబ్బైఆరు వేల మూడు వందల ముప్పైనాలుగు రూపాయలు మాత్రము) ప్లస్ ది.05-12-2025 నుండి తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో పాటు			

షెడ్యూలు-సి

షెడ్యూలు నెం.1 : గుంటూరు జిల్లా, తెనాలి యస్ఆర్ఒ లో రిజిస్టర్డ్ కాబడిన దస్తావేజు నెం.3671/2023 ప్రకారం శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి : సజ్జా సురేష్‌కు చెందిన ఆస్తి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, సూర్యా నగర్ వెంచర్ దగ్గర, గొడవర్రు గ్రామము, డివిజన్ నెం.312/1, అడంగల్ ప్రకారం 312/1ఎ, సమీప డోరు నెం.1-83 నందు 5929.00 చ॥గ॥లు లేదా 4957.00 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: మల్లెల విజయలక్ష్మి మరియు ఇతరుల యొక్క ఆస్తి, దక్షిణం: కొనేరు శ్రీకృష్ణ మూర్తి యొక్క ఆస్తి, పడమర: యల మంచిలి వెంకట నారాయణ రావు యొక్క ఆస్తి మరియు లేఅవుట్ రోడ్‌కు వెళ్ళు నడకమార్గం, ఉత్తరం: కొనేరు దిలీప్ కుమార్ యొక్క ఆస్తి.

పైన పేర్కొన్న ఋణగ్రహీతలు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ బిసెంట్ రోడ్ బ్రాంచ్ (63640), విజయవాడ, కృష్ణా జిల్లా నుండి లోన్స్ / అడ్వాన్స్‌ల రూపంలో ఋణసౌకర్యములను పొందియున్నారు. మీరు పొందిన ఋణము తిరిగి చెల్లించనందున యన్‌పిఎగా వర్గీకరింపబడి పైన పేర్కొనబడిన సొమ్ము బకాయిగా వున్నది. మేము ఇప్పటికే 04-12-2025 తేదీ గల డిమాండ్ నోటీసు సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద తిరుగు రశీదుతో రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించగా అట్టి నోటీను తిరిగి వచ్చినందున/ ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరలా నోటీసు జారీచేయడమైనది. సెక్షన్ 13(4) చట్టం క్రింద 60 రోజులలోపు పైన చెప్పిన మొత్తాన్ని చెల్లించని పక్షంలో బ్యాంకుకు తనఖావుంచిన సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకొనగలమని మా అభిప్రాయాన్ని తెలియచేయడమైనది. **మీకు ఇస్తున్న సూచనలు :** 1) అసలు నోటీసు కాపీ/నోటీసుకు సంబంధించిన సమగ్ర వివరములను, అధీకృత అధికారి నుండి పొందవచ్చునని సూచించబడినది. 2) SARFAESI యాక్ట్ క్రింద తదుపరి చర్యలకు పాల్పడకుండా వుండేందుకు **నోటీసు తేదీ** నుండి 60 రోజులలోపు వడ్డీ, ఖర్చులతో సహా మొత్తం బకాయి చెల్లించవలసి వుంటుంది.

ప్రదేశం : విజయవాడ, తేదీ : 04-12-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ బిసెంట్ రోడ్ బ్రాంచ్, విజయవాడ.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

యస్‌యమ్ఇ బ్రాంచి బిసెంట్ రోడ్ బ్రాంచి (బ్రాంచ్ కోడ్ : 63640), డోరు నెం.27-129-42 & 27-06-106, గ్రావిటీ టవర్స్, 2వ అంతస్థు, ప్రకాశం రోడ్, విజయవాడ-520002. ఫోన్: 0866-2572192, 2571893, Email: sbi.63640@sbi.co.in

ఋణగ్రహీత, హామీదారుకు సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2)కు లోబడి జారీచేయబడిన నోటీసు)

ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు, చిరునామా		ఋణము, ఖాతా నెం. & చెల్లించవలసిన మొత్తము	
ఋణగ్రహీత : మెస్సర్స్ కార్తికేయ అసోసియేట్స్ 1) సజ్జా నితిన్ చక్రవర్తి, చిరునామా : సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి : సజ్జా సురేష్, నివాసము : తండ్రి : సురేష్, ఫ్లాట్ నెం.4, షారోన్ అపార్ట్‌మెంట్స్, మెథోడిస్ట్ కాలనీ, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016, 2) చుక్కపల్లి శ్రావణి, చిరునామా : శ్రీమతి చుక్కపల్లి శ్రావణి, భర్త : సజ్జా నితిన్ చక్రవర్తి, నివాసము : కేరాఫ్ : సజ్జా నితిన్ చక్రవర్తి, ఫ్లాట్ నెం.4, షారోన్ అపార్ట్‌మెంట్స్, మెథోడిస్ట్ కాలనీ, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016, **హామీదారులు :** 1) సజ్జా నితిన్ చక్రవర్తి, చిరునామా : కార్తికేయ అసోసియేట్స్, ఫ్లాట్ నెం.60, వార్డు నెం.8, కెపి నగర్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ, కృష్ణా జిల్లా, 2) చుక్కపల్లి శ్రావణి, చిరునామా : కార్తికేయ అసోసియేట్స్, ఫ్లాట్ నెం.60, వార్డు నెం.8, కెపి నగర్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ, కృష్ణా జిల్లా.		టర్మ్ లోన్ అకౌంట్ నెం. 43404366479	
డిమాండ్ నోటీసు తేది	04-12-2025	యన్‌పిఎ తేది	30-11-2025
బకాయి మొత్తం: ది.04-12-2025 నాటికి రూ.4,94,85,661/- (అక్షరాల నాలుగు కోట్ల తొంభైనాలుగు లక్షలఎనభైఐదు వేల ఆరు వందల అరవైఒక్కటి రూపాయలు మాత్రము) ప్లస్ ది.05-12-2025 నుండి తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో పాటు			

షెడ్యూలు-సి

షెడ్యూలు నెం.1 : గుంటూరు జిల్లా, తెనాలి యస్ఆర్ఒ లో రిజిస్టర్డ్ కాబడిన దస్తావేజు నెం.3671/2023 ప్రకారం శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి : సజ్జా సురేష్‌కు చెందిన ఆస్తి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, సూర్యా నగర్ వెంచర్ దగ్గర, గొడవర్రు గ్రామము, డివిజన్ నెం.312/1, అడంగల్ ప్రకారం 312/1ఎ, సమీప డోరు నెం.1-83 నందు 5929.00 చ॥గ॥లు లేదా 4957.00 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: మల్లెల విజయలక్ష్మి మరియు ఇతరుల యొక్క ఆస్తి, దక్షిణం: కొనేరు శ్రీకృష్ణ మూర్తి యొక్క ఆస్తి, పడమర: యల మంచిలి వెంకట నారాయణ రావు యొక్క ఆస్తి మరియు లేఅవుట్ రోడ్‌కు వెళ్ళు నడకమార్గం, ఉత్తరం: కొనేరు దిలీప్ కుమార్ యొక్క ఆస్తి.

పైన పేర్కొన్న ఋణగ్రహీతలు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ బిసెంట్ రోడ్ బ్రాంచ్ (63640), విజయవాడ, కృష్ణా జిల్లా నుండి లోన్స్ / అడ్వాన్స్‌ల రూపంలో ఋణసౌకర్యములను పొందియున్నారు. మీరు పొందిన ఋణము తిరిగి చెల్లించనందున యన్‌పిఎగా వర్గీకరింపబడి పైన పేర్కొనబడిన సొమ్ము బకాయిగా వున్నది. మేము ఇప్పటికే 04-12-2025 తేదీ గల డిమాండ్ నోటీసు సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద తిరుగు రశీదుతో రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించగా అట్టి నోటీను తిరిగి వచ్చినందున/ ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరలా నోటీసు జారీచేయడమైనది. సెక్షన్ 13(4) చట్టం క్రింద 60 రోజులలోపు పైన చెప్పిన మొత్తాన్ని చెల్లించని పక్షంలో బ్యాంకుకు తనఖావుంచిన సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకొనగలమని మా అభిప్రాయాన్ని తెలియచేయడమైనది. **మీకు ఇస్తున్న సూచనలు :** 1) అసలు నోటీసు కాపీ/నోటీసుకు సంబంధించిన సమగ్ర వివరములను, అధీకృత అధికారి నుండి పొందవచ్చునని సూచించబడినది. 2) SARFAESI యాక్ట్ క్రింద తదుపరి చర్యలకు పాల్పడకుండా వుండేందుకు **నోటీసు తేదీ** నుండి 60 రోజులలోపు వడ్డీ, ఖర్చులతో సహా మొత్తం బకాయి చెల్లించవలసి వుంటుంది.

ప్రదేశం : విజయవాడ, తేదీ : 04-12-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ బిసెంట్ రోడ్ బ్రాంచ్, విజయవాడ.

తొలి తెలుగు కవిగా పాల్కురికి సోమనాథుడు ప్రసిద్ధుడు

ప్రజాశక్తి - కల్చరల్

తెలుగు ఆది కవిగా నన్నయ్య గుర్తింపు పొందిన తెలగాణకి చెందిన పాల్కురికి సోమనాథుడు తొలి తెలుగు కవి అని పరిశోధనల్లో తేలిందని శాసన మండలి ప్రతి పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి చెప్పారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా పాల్కురికి సోమనాథుడు యాదిలో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ ఇన సోమనాథుని జన్మ స్థలం నల్గొండ ప్రాంతంలోని పాల్కురికి గ్రామం వారు అని తెలిపారు. 12వ శతాబ్ది వాడైన సోమనాథుడు రచనలలో బసవ పురాణం ప్రముఖమని వివరించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో సంగీత గురువు రత్న మాల సామాజిక కార్యకర్త వి వెంకటరావు గాయని రాధా రాణి పాల్గొన్నారు.

సర్దార్‌నగర్ మార్కెట్ యార్డ్ సందర్శన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్‌ను రష్యా పశువైద్యుల బృందం మంగళవారం సందర్శించింది. ఈ బృందానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్‌రెడ్డి వ్యవసాయ మార్కెట్‌లో పశువుల క్రయవిక్రయాలు, మార్కెట్ వ్యవస్థ, తదితర వివరాలను వెల్లడించారు. బృందం సభ్యులు ఆల్ కబీర్ లాంటి కంపెనీలతో కలిసి ఇక్కడి నుంచి పశు మాంసాన్ని ఎగుమతి చేసేందుకు నాణ్యతను గమనించారు. మండలంలోని పశువులకు అందిస్తున్న వైద్య సేవలు, పశువుల నాణ్యత, తదితర వాటిని పరిశీలించారు. అనంతరం షాబాద్ పశువుల ఆస్పత్రిని సందర్శించి పశువైద్యులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రష్యా పశువైద్య బృందం సభ్యులు, ఆల్ కబీర్ కంపెనీ పశువైద్య సిబ్బంది, రేగడి దోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫర్నిచర్ షాప్‌లో భారీ అగ్నిప్రమాదం

- ప్రారంభం కాకముందే తీవ్ర నష్టం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ భగాయత్ ప్రాంతంలోని లింమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ షాప్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో షాప్‌లో వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో స్పార్క్ ఫోమ్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో పరుపులు, ఫర్నిచర్ సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, హైడ్రా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. భారీగా ఆస్తి నష్టం జరిగిందని తెలు స్తోంది. షాప్‌కు ఆనుకుని అపార్ట్‌మెంట్లు ఉండడంతో మంటలు వ్యాప్తితో వారంతా భయభ్రాంతులకు గురై బయటకు పరుగులు తీశారు. షాప్ ప్రారంభోత్సవం జరగకముందే ఈ ప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం.

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

డిటిఒ ఇంటిపై ఎసిబి దాడులు

- భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు ఆరోపణలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహబూబ్‌నగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కిషన్ నాయక్‌పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. ఆయన ఇల్లు, కార్యాలయంపై మంగళవారం ఎసిబి అధికారులు దాడులు చేశారు. ఆదాయానికి మించి దాదాపు రూ.100 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని ఇటీవల అతనిపై కేసు నమోదయింది. ఇతర జిల్లాల్లోనూ సోదాలు కొనసాగుతున్నట్టు సమాచారం. హైదరాబాద్ ఏసీబీ బ్రాంచ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బస్సు కింద పడి ఇద్దరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ద్విచక్ర వాహనంపై వస్తూ ట్రాక్టర్‌ను తప్పించబోయి బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి గాయాలైన సంఘటన మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం బి భూపతిపూర్ శివారులో సోమవారం రాత్రి జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన దాసరి సుమన్ (25), గుండు బాలావతి రాజ్ (22), అర్కెల కుమార్.. సోమవారం రాత్రి బైక్‌పై మండల కేంద్రానికి వెళ్లారు. అదే రాత్రి తిరుగు ప్రయాణంలో శాలిపేట గేటు సమీపంలో మలుపు వద్ద ముందు వస్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. అదుపుతప్పి బైక్.. ఆ మార్గంలో ఎదురుగా ఎల్లారెడ్డి వైపు నుంచి వస్తున్న ఆర్‌టిసి బస్సు కింద పడటంతో సుమన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన గుండు బాలావతి రాజ్‌ని మెదక్‌లోని ఒక ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. వీరితో పాటు ఉన్న అర్కెల కుమార్‌కు తీవ్ర గాయాలు కాగా మెదక్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ నదేశ్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఒకే గ్రామంలో ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పంచాయతీల అభివృద్ధికి నిధులివ్వాలి

- యూరియా పాతపద్ధతిలోనే ఇవ్వాలి
- రామారావు హంతకులను శిక్షించాలి
- అభిప్రాయాలు చెప్పేవారిపై ఎన్ఐఎ కేసులు సరికాదు : జాన్‌వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పంచాయతీల అభివృద్ధికి విరివిగా నిధులివ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి,జూలకంటి రంగారెడ్డితో కలిసి జాన్‌వెస్లీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో వారంతా కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఓఆర్ఆర్ అవతలకు పరిశ్రమలను తరలించి, ఆ భూములను పారిశ్రామికవేత్తలకే అప్పగించాలని చూడటం సరికాదన్నారు. ఆ పేరుతో రూ.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రూ.5వేల కోట్లకే పారిశ్రామిక వేత్తలకు కట్టబోతున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో దానిపై అసెంబ్లీలో చర్చ జరగాలని సూచించారు. ఆ భూములను ప్రజా ప్రయోజనాల కోసం, పేదలకు ఇళ్లు కట్టించేందుకు ఉపయోగించాలని కోరారు.

యూరియా యాప్ ఎత్తేయండి: యూరియా యాప్‌ను ఎత్తేసి పాతపద్ధతిలోనే యూరియాను అందజేయాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. నగరం నడిబొడ్డున ఉన్న కంటోన్మెంట్ బోర్డుకు వేరే ప్రాంతంలో భూములు అప్పగించి దాన్ని జిహెచ్‌ఎంసిలో కలపాలని కోరారు.

రామారావు హంతకుల్ని శిక్షించాలి: ఖమ్మం జిల్లాలో సిపిఎం నేత రామారావును కిరాయి గుండాలతో హత్య చేయించిన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జాన్ వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి ఒత్తిడితో విచారణలో పోలీసులు తీవ్ర జాప్యం చేస్తున్నారని విమర్శించారు.

బిసి రిజర్వేషన్లపై కేంద్రంపై పోరాడాలి: బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలనూ కలుపుకుని కేంద్రంపై పోరాటం చేయాలని జాన్‌వెస్లీ చెప్పారు.

ఇన్నయ్య అరెస్టు అక్రమం: గాదె ఇన్నయ్యను ఎన్ఐఏ అరెస్టు చేయడాన్ని జాన్‌వెస్లీ తప్పుబట్టారు. అభిప్రాయాలను వ్యక్తపరిస్తే అరెస్టులు చేస్తారా? అని ప్రశ్నించారు. ప్రతిరోజూ ఏదో ఒక చోట మోడీ, అమిత్‌షా, కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారని, వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదని ఎన్ఐఎను నిలదీశారు. ఇన్నయ్యను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

'పాలమూరు' పూర్తిచేయండి: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పాలమూరు రంగారెడ్డి పూర్తయిందని కెసిఆర్ చెప్పడం అవాస్తమన్నారు. అదే సమయంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులకు కాంగ్రెస్ సర్కారు నిధులను సరిగా కేటాయించడం లేదని గుర్తుచేశారు. పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రాజెక్టులపై కాలయాపన, విమర్శలు మానుకొని నిధులు కేటాయించి, పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు.

200 ఏళ్లు చెక్కుచెదరకుండా..

మేడారం వనదేవతల పునరుద్ధరణ పనులు

- ఆదివాసీ గిరిజనుల మనోభావాలు దెబ్బతినకుండానే పనులు పూర్తి
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడారం జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు 200 సంవత్సరాల పాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేస్తున్నామని, అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను, మేడారంలో చిలుకలగుట్ట రోడ్డు, స్తూపం, కన్నెపల్లి, జంపన్నవాగు, ఆర్‌టిసి బస్ స్టేషన్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్‌పి సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఎ పిఒ చిత్రమిశ్రా, డిఎఫ్ఒ రాహుల్ కిషన్ జాదవ్‌తో కలిసి మంత్రి పొంగులేటి పరిశీలించారు. ఆలయం వద్ద జరుగుతున్న సాండ్ స్టోన్ బొమ్మల లిపి చిత్రాలను, క్యూ లైన్ నిర్మాణ పనులను, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెల నిర్మాణ పనులను, ఆలయ ఫ్లోరింగ్ పనులను, ఆలయ ప్రహరీలో వెదురు బొంగు మాదిరిగా ఉన్న స్తంభాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మేడారంలోని హరిత హోటల్‌లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ పనులు, రాత్రి నిర్మాణ పనులు, సివిల్ వర్క్స్, గద్దెల చుట్టూ గ్రిల్స్, ప్రాకారం బయటి వైపు సిసి రోడ్లను పనులు డిసెంబర్ 31వ తేదీ లోపు, ఇతర పనులు జనవరి 5వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

పనులను పరిశీలిస్తున్న మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గిరిజన సంప్రదాయాలు ఉట్టిపడేలా..

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా గద్దెల ప్రాంతంలో పాలరాతి శిల్పాలచే పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పిఆర్ ఇఎన్‌సి, ఆర్‌డిఒ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

విబి జి ఆర్‌ఎంఎం జి బిల్లును రద్దు చేయాలి

- ఉపాధి హామీ చట్టంలో మార్పులపై వామపక్షాల నిరసనలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేస్తూ వీబీజీరాంజీ పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేయాలని మంగళవారం పలు జిల్లాల్లో వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఎఐఎఫ్‌బి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో జిఒ కాపీలను దహనం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అశోక్ టాకీస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. గద్వాలలో సిపిఎం కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. కరీంనగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై, సూర్యాపేట జిల్లా చివ్వెంలలో బిల్లు ప్రతులను దహనం చేశారు. హుజూర్‌నగర్‌లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్‌టిఆర్ చౌరస్తాలో నిరసన తెలిపారు.

మహిళలకు భరోసా.. బాధితులకు న్యాయం

- 'నారీ న్యాయ్' కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద
- హైదరాబాద్ కలెక్టరేట్‌లో భారీగా ఫిర్యాదులు..

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర మహిళా కమిషన్ కమిషన్ ఎల్లప్పుడూ మహిళకు అండగా నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో తెలంగాణ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో "నారీ న్యాయ్..హియర్ హర్ ఔట్" పేరుతో బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి తరలివచ్చిన మహిళల నుంచి ఆమె నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొనసాగిన ఈ విచారణలో దాదాపు 100 మందిపైగా మహిళలు తమ సమస్యలను వివరించారు. ప్రధానంగా గృహ హింస, ఉద్యోగ ప్రదేశాల్లో వేధింపులు, వివక్ష, ఆర్థిక మోసాలు, సైబర్ క్రైమ్ తదితర సమస్యలపై ఫిర్యాదులు అందాయి.

ఎన్ఆర్ఐ వేధింపులపై ప్రత్యేక దృష్టి : అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, ఉమెన్ సేఫ్టీ డిసిపిలు డాక్టర్ లావణ్య, టి.ఉషా రాణి, జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారితో కలిసి చైర్‌పర్సన్ మాట్లాడారు. ఫిర్యాదుల్లో అధిక శాతం గృహ హింసకు సంబంధించినవే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అక్రెడిటేషన్ల జిఒ 252ను సవరించాలి

- జర్నలిస్టులందరికీ ఒకేతరహా కార్డులివ్వాలి
- సమాచార శాఖ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్‌కు టిడబ్ల్యుజెఎఫ్, హెచ్‌యుజె వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ 252లో అనేక లోపాలున్నాయని, వెంటనే వాటిని సవరించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని టిడబ్ల్యుజెఎఫ్, హెచ్‌యుజె సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. సోమవారం సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్‌బాబు, జాయింట్ డైరెక్టర్ జగన్‌ను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. కొత్తగా అక్రిడిటేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామనీ, ఇందుకు సిఎం రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ సిహెచ్ ప్రియాంకకు కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే జీవోలో పొందుపరిచిన కొన్ని నిబంధనలు జర్నలిస్టులను గందరగోళానికి గురిచేసేలా ఉన్నాయని అధికారుల దృష్టికి తెచ్చారు. జీవో 252లో జర్నలిస్టులను రెండు తరగతులుగా విభజిస్తూ విధానం రూపొందించడం సరికాదని ఫెడరేషన్ నాయకులు అభిప్రాయపడ్డారు.

రిపోర్టర్లకు అక్రిడిటేషన్ అని, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు అని పేర్లు పెట్టి విభజించడం వల్ల డెస్క్‌లో పనిచేసేవారికి తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం రైల్వే పాసులు రద్దుచేసిందని, ఆర్‌టిసి బస్సు పాసుల రాయితీ కూడా తగ్గించారని గుర్తు చేశారు. ఇప్పుడు మీడియా కార్డు పేరుతో డెస్క్ జర్నలిస్టులకు బస్‌పాస్ సౌకర్యం బంద్ అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రముఖులు

శ్రీ చైతన్య కూకట్‌పల్లి జోన్‌లో

డాక్టర్ బిఆర్ రావు స్మారక జోనల్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శ్రీచైతన్య కూకట్‌పల్లి జోన్‌లో డాక్టర్ బిఆర్ రావు స్మారక జోనల్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం హైదర్‌నగర్‌లోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో జరిగిన పోటీల్లో 14 బ్రాంచీల నుంచి విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన క్యారమ్ క్రీడాకారిణి డాక్టర్ షేక్ హుస్నా సమీరా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎజిఎం శివ రామకృష్ణ, రీజినల్ ఇన్ ఛార్జీలు, జోనల్ ఇన్‌ఛార్జ్, ఆల్ ఇండియా స్పోర్ట్స్ రిసోర్స్ పర్సన్, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుకలో జాతీయ జెండా, క్రీడా జెండాల ఆవిష్కరణ, క్రీడా జ్యోతి ప్రదర్శన, క్రీడా ప్రమాణ స్వీకారం, మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం పరుగు పందాలు, ఖో-ఖో, వాలీబాల్, త్రో బాల్, షాట్ పుట్, తదితర క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, సర్వతోముఖాభివృద్ధిని ప్రోత్సహిస్తూ విజయవంతంగా ముగిసింది.

సెన్సెక్స్‌కు మళ్లీ నష్టాలు

ముంబయి : వరుసగా రెండు సెషన్లలో రాణించిన స్టాక్ మార్కెట్లు మళ్లీ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో దలాల్ స్ట్రీట్‌లో ప్రతికూలత నెలకొంది. ముఖ్యంగా ఐటి స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడంతో బిఎస్ఇ సెన్సెక్స్ 43 పాయింట్లు తగ్గి 85,523కు పడిపోయింది. నిఫ్టీ ఐదు పాయింట్లు పెరిగి 26,177 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా నష్టపోయాయి. ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎన్‌టిపిసి షేర్లు లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

రోడ్డు ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

- రంగారెడ్డి జిల్లా ఉప్పర్‌పల్లిలో డిసిఎం బీభత్సం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బైక్‌పై వెళ్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను వెనుక నుంచి వచ్చిన డిసిఎం అతివేగంగా ఢీకొట్టిన ఘటనలో కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్‌పేట్ పిఎస్ పరిధిలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అబ్దుల్ సత్తార్ (38) విధులు ముగించుకుని షేక్‌పేట్ నుంచి ఆరాంఘర్ వైపు టూ వీలర్‌పై వెళ్తుండగా ఉప్పర్‌పల్లి వద్ద అతి వేగంగా వెనక నుంచి వచ్చిన డిసిఎం ఢీ కొట్టింది. దాంతో టూ వీలర్‌పై నుంచి కిందపడి అబ్దుల్ సత్తార్ తలకు గాయమై అక్కడికక్కడే మృతిచెందారు. పక్కనున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. డిసిఎం డ్రైవర్ ఆపకుండా అలాగే వెళ్లిపోతుండటంతో గమనించిన స్థానికులు డిసిఎంను వెంబడించి అడ్డగించి డ్రైవర్‌కి దేహశుద్ధి చేసి అత్తాపూర్ పోలీసులకు అప్పజెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డిసిఎం డ్రైవర్ అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

డిఒపిటి అనుమతి కోసం వెయిటింగ్

- అరవింద్ కుమార్ విచారణకు రాని క్లియరెన్స్
- వేచి చూస్తున్న ఎసిబి అధికారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో నిందితుడైన సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై చార్జిషీటు వేయడానికి కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ (డిఒపిటి) ఇంకా అనుమతివ్వలేదు. గత కొద్ది రోజుల క్రితమే ఈ కేసులో రెండో నిందితుడైన అరవింద్‌కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతివ్వాలని కోరుతూ రెండు మార్లు రాష్ట్ర ఎసిబి అధికారులు డిఒపిటికి లేఖ రాశారు. దేశానికి చెందిన సివిల్ సర్వీస్ అధికారులలో ఎవరైనా నేరానికి పాల్పడితే వారిని ప్రాసిక్యూట్ చేయడానికి కేంద్ర హోం శాఖ పరిధిలోని డిఒపిటి నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఒకపక్క ఈ కేసులో ప్రధాన నిందితుడిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో చేర్చటమేగాక ఆయనను ప్రాసిక్యూట్ చేయడానికి రాష్ట్ర గవర్నర్ అనుమతిని కూడా ఎసిబి తీసుకుంది. కెటిఆర్‌తో పాటు అరవింద్‌కుమార్‌ను కలిపి విచారించి, ప్రాసిక్యూట్ చేయాలని భావిస్తున్న ఎసిబి అధికారులు అందుకు అవసరమైన డిఒపిటి ఆదేశాల కోసం చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్నారు. ఫోన్‌ట్యాపింగ్‌తో పాటు ఫార్ములా ఈ- కార్ రేసింగ్ కేసులను కట్టుదిట్టంగా దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ వస్తున్న కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరిధిలోనే డిఒపిటి ఉందనీ, మరి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయడంలో ఈ విభాగం ఎందుకు ఆలస్యం చేస్తుందో అర్థం కావటం లేదని ఎసిబి వర్గాలు గుసగుసలాడుతున్నాయి.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు విష్ణువర్ధన్‌రావు, గౌరీశంకర్, తదితరులు

ఐసిఎఆర్ ఆధ్వర్యంలో శీతాకాల శిక్షణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లోని పివి నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో "సంక్రమణ రోగాల గుర్తింపునకు ఆధునిక అణుజీవ శాస్త్ర పరికరాలు: వన్‌హెల్త్, ఫైలోజెనెటిక్ దృక్పథం" అనే అంశంపై ఐసిఏఆర్ ప్రాయోజిత శీతాకాల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ కార్యనిర్వాహణ ఉప కులపతి డాక్టర్ ఎం.విష్ణువర్ధన్‌రావు మాట్లాడుతూ..కోవిడ్ అనంతర కాలంలో వన్ హెల్త్ దృక్పథం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ జోనోసిస్ వ్యాధులు, సంక్రమణ రోగాల త్వరిత గుర్తింపు నివారణకు ఆధునిక అణుజీవ శాస్త్ర పరికరాల అవసరం, వాటి ప్రాముఖ్యతను తెలిపారు. ఐఎన్ఎస్ఎ శాస్త్రవేత్త, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ కాంపిటేషన్ బయాలజీ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ విభాగధిపతి, పద్మశ్రీ డాక్టర్ జె.గౌరీశంకర్ మాట్లాడుతూ.. సూక్ష్మజీవులు, మానవులు, పర్యావరణ వ్యవస్థలు, ప్రపంచ ఆరోగ్యం అంశాలు ఒకదానికొకటి ఎలా ముడిపడి ఉంటాయనే విషయాన్ని విపులంగా వివరించారు. వన్ హెల్త్ వ్యవస్థను బలోపేతం చేయడంలో అణు జీవశాస్త్రం, గణాత్మక విధానాల కీలకపాత్రను విడమర్చి చెప్పారు. పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్యశాల విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్, ప్రొఫెసర్ ఎం.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. తిరిగి ప్రబలుతున్న వ్యాధులను ఎదుర్కోవడంలో వన్ హెల్త్ భావన ఎంత ముఖ్యమైనదనే దాన్ని వివరించారు. జూనోటిక్ వ్యాధులపై దృష్టి సారిస్తూ మానవ ఆరోగ్యం, జంతు ఆరోగ్యం పర్యావరణ వ్యవస్థల మధ్య సమగ్ర సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పివి నర్సింహారావు పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.మాధురి, కోర్సు డైరెక్టర్ డాక్టర్ ఎ. విజయ కుమార్, ఎయిమ్స్ డాక్టర్ రాహుల్ నారంగ్, ఎన్ఐఏబీ డాక్టర్ నాగేంద్రహెగ్డే, పశువైద్య సూక్ష్మజీవ శాస్త్ర విభాగం అధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం ఎన్నికలు జరపాలి

నల్లగొండలో సర్పంచుల సన్మాన సభలో కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకే క్షేత్రస్థాయిలో ప్రజలు పట్టం కడతారు.. ఇది సహజం.. కానీ ప్రస్తుత రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యం చెందడంతో 35 నుంచి 40శాతం బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించారు. ఇక గ్రామాల్లో నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి నుంచి మరో లెక్క ఉండబోతుంది' అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ అన్నారు. జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లకు మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో సన్మాన సభ నిర్వహించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో కెటిఆర్ ప్రసంగించారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అనుకున్నంత మెజార్టీ రాలేదన్నారు. ఈ క్రమంలో సహకార ఎన్నికలు నిర్వహిస్తే రైతులు కర్రు కాల్చి వాతపెడతారన్న భయంతో సహకార ఎన్నికలను రద్దు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు బిఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. సిఎంకు దమ్మొంటే.. వెనుక నుంచి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకొచ్చి ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. సాగునీటి ప్రాజెక్టులపై కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నోటీసుల డ్రామా ఆడుతున్నారని అన్నారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని చెప్పారు.జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. నదీ జలాలపై ముఖ్యమంత్రికి అవగాహన శూన్యమన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కెసిఆర్ అడుగుతుంటే.. దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులపై ప్రభుత్వం అశ్రద్ధ వహిస్తోందన్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, భూపాల్‌రెడ్డి, రవీంద్రకుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.